వృద్ధుడి అదృశ్యం



నర్సయ్య శ్రీపతి

జగద్గిరిగుట్ట: ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన ఓ వృద్ధుడు అదృశ్యమైన ఘటన జగద్గిరి గుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. షిరిడీ హిల్స్‌లో నివసిస్తున్న నర్సయ్య శ్రీపతి (72) గత సంవత్సరం నవంబర్ నెలలో ఇంట్లో ఎవరికి చెప్పకుండా వెళ్లాడు. అప్పటి నుంచి తెలిసిన బంధువుల ఇళ్లలో వెతికినా లాభం లేకపోవడంతో బుధవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తన కూతురు అంబిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

మరో ప్రాంతంలో ఓ వ్యక్తి..



సాయిలు (ఫైల్)

జగద్గిరిగుట్ట: భార్యతో గొడవ పడి ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో జరాగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సాయిలు (40), పద్మ భార్యభర్తలు. కొన్ని నెలలుగా ఎల్లమ్మ బండలో అద్దె ఇంట్లో ఉంటున్నారు. కాగా గత నెల 27వ తేదీన చిన్నపాటి గొడవ జరిగింది. ఈ గొడవలో సాయిలు తన భార్య పద్మను విపరీతంగా కొట్టాడు. దీంతో పద్మ బోరబండలో ఉంటున్న తన అన్నయ్య దగ్గరకు వెళ్లింది. అప్పటి నుంచి తన భర్త ఫోన్ చేయకపోవడంతో బుధవారం తిరిగి ఎల్లమ్మబండకు వచ్చింది. తన భర్త గురించి ఆరా తీయగా గొడవ జరిగిన రోజే ఇంట్లో నుంచి వెళ్లపోయాడని, మళ్లీ తిరిగి రాలేదని తెలిసింది. కాగా ఈ విషయమై ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ప్రజాపాలన అంటే దోచుకోవడమా.?

- ఎల్ఆర్ఎస్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పిందంటూ వ్యాఖ్య
- ఎలాంటి చార్జీలు తీసుకోకుండా ప్లాట్లను క్రమబద్ధీకరించాలని డిమాండ్
- గతంలో నీతులు చెప్పి ఇప్పుడు నీతి తప్పుతున్నారంటూ ఆగ్రహం
- కుత్బుల్లాపూర్ మున్సిపల్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ నిరసన



కుత్బుల్లాపూర్ మున్సిపల్ కార్యాలయం ముందు బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఆందోళన చేస్తున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే వివేకానంద్

కుత్బుల్లాపూర్: ఇళ్ల క్రమబద్ధీకరణ పేరుతో నిరుపేదలను దోచుకోవడమేనా ప్రజాపాలన అని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. ఇళ్ల క్రమబద్ధీకరణపై కాంగ్రెస్ ప్రభుత్వం ఆడుతున్న నాటకాలను ఎండగడుతూ బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. అందులో భాగంగా కుత్బుల్లాపూర్ మున్సిపల్ కార్యాలయం ఎదుట ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆందోళన చేపట్టారు.

- ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రూ.20వేల కోట్లే లక్ష్యంగా నిరుపేదల రక్తం తాగుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పైశాచిక ఆనందాన్ని పొందుతుందన్నారు. గతంలో ఎల్ఆర్ఎస్ వద్దు.. భూములను ఉచితంగా క్రమబద్ధీకరిస్తామన్న కాంగ్రెస్ పార్టీ మాట తప్పిందన్నారు. ఎల్ఆర్ఎస్ అంటే ప్రజల నుంచి డబ్బులు దోచుకోవడమేనని విమర్శలు చేసిన కాంగ్రెస్ నేతలు ఇప్పుడు ప్రజల నుంచి ఎందుకు డబ్బులు దోపిడీ చేస్తున్నారో చెప్పాలన్నారు.
- ఎల్ఆర్ఎస్ ద్వారా దరఖాస్తు చేసుకున్న 25.44 లక్షల మంది పైన కనీసం లక్ష రూపాయల చొప్పున భారం పడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి చార్జీలు లేకుండా ఎల్ఆర్ఎస్ ద్వారా ప్లాట్ల క్రమబద్ధీకరణ చేయాలని డిమాండ్ చేశారు. 100 రోజులు పూర్తికావడానికి ఇంకా 7 రోజులు మాత్రమే మిగిలి ఉందన్నారు. ఈ వందరోజుల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది శూన్యమని విమర్శించారు. కష్టాలు అంటే కాంగ్రెస్.. కాంగ్రెస్ అంటేనే కష్టాలు అనే విధంగా పాలన కొనసాగిస్తున్నారని ఆరోపించారు.
- అనంతరం భూ క్రమబద్ధీకరణకు ఎటువంటి రుసుము లేకుండా ఉచితంగా చేపట్టాలని కుత్బుల్లాపూర్ డిప్యూటీ కమిషనర్‌కు వారు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్లు, డిప్యూటీ మేయర్, వైస్ చైర్మన్లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో దారితప్పాడు.. స్వలింగ సంపర్కుడి చేతిలో హతమయ్యాడు



జీడిమెట్ల: మద్యం మత్తులో దారి తప్పాడు.. ఓ స్వలింగ సంపర్కుడి చేతిలో చిక్కి హతమయ్యాడు.. ఫిబ్రవరి 27వ తేదీన జీడిమెట్ల పీఎస్ పరిధిలోని హెచ్ఎంటీ నిర్మానుష్య ప్రాంతంలో జరిగిన హత్య కేసులో పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి రిమాండు తరలించారు. బుధవారం జీడిమెట్ల ఇన్‌స్పెక్టర్ పి.శ్రీనివాసరావు ఎస్సైలు సతీష్‌రెడ్డి, హరీష్‌లతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు. బీహార్ రాష్ట్రానికి చెందిన రమేష్‌రామ్ (50) కుటుంబంతో సహా నగరానికి వలస వచ్చి ఐడీఏ జీడిమెట్ల రాంరెడ్డినగర్‌లో ఉంటూ ఓ కెమికల్ పరిశ్రమలో పనిచేస్తున్నాడు. ఫిబ్రవరి 27వ తేదీన ఉదయం డ్యూటీ నుంచి ఇంటికి వచ్చిన రమేష్‌రామ్ మరో ఇద్దరు తోటీ కూలీలైన బిపిన్, ప్రమోద్‌లతో కలిసి షాపూర్‌నగర్‌లోని ఎస్‌బీఐ బ్యాంకులో ఖాతా తెరిచేందుకు వచ్చాడు. అనంతరం వారిద్దరితో కలిసి సాయంత్రం వరకు ఓ వైన్స్‌లో మద్యం సేవించాడు. - అనంతరం బిపిన్, ప్రమోద్‌లు అక్కడ నుంచి వారిళ్లకు వెళ్లిపోయారు. రమేష్ రామ్ తూలుకుంటూ రాత్రి 11గంటల సమయంలో షాపూర్‌నగర్ చేరుకున్నాడు.

- రాత్రి11.50 సమయంలో రమేష్‌రామ్ మేడ్చల్‌లోని ఓ కిరాణాదుకాణంలో పనిచేసే శివపూజన్ కుమార్ నిశాత్(26)కు తారసపడ్డాడు. శివపూజన్ స్వలింగ సంపర్కుడు కావడంతో రమేష్‌రామ్‌ను మాటలతో మభ్యపెట్టి హెచ్ఎంటీలోని నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లాడు. ఇద్దరు కలిసి మద్యం సేవించారు. అనంతరం శివపూజన్ రమేష్‌రామ్‌ను తనతో స్వలింగ సంపర్కం(సెక్స్) చేయాలని కోరగా రమేష్‌రామ్ నిరాకరించాడు.
- దీంతో శివపూజన్ కోపంతో బీరుసీసాతో రమేష్‌రామ్ తలపై కొట్టడంతో రమేష్‌రామ్ అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి భార్య లలితాదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడిని ఈనెల 5వ తేదీన రాత్రి మేడ్చల్‌లో అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తీసుకువచ్చి విచారించగా నేరాన్ని అంగీకరించాడు. ఈ మేరకు పోలీసులు నిందితుడిపై కేసు నమోదు చేసి బుధవారం మేడ్చల్ కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించారు. ఈకేసులో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సైలతో పాటు సిబ్బందిని ఇన్స్‌పెక్టర్ అభినందించారు.

బాలిక అదృశ్యం

నిజాంపేట్: ఓ బాలిక అదృశ్యమైన సంఘటన బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సాయినగర్‌లో నివాసం షాబుద్దీన్ అన్సారీ కూతురు ఉజ్మా పర్వీన్(15) మంగళవారం ఉదయం సుమారు 9గంటల నుంచి ఇంట్లో కనిపించడం లేదు. అన్ని చోట్ల కుటుంబ సభ్యులు వెతికినా ఫలితం లేకపోవడంలో బాచుపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతున్న గుర్తుతెలియని వ్యక్తి మృతి



నిజాంపేట్: రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గత నెల 17వ తేదీన బాచుపల్లిలోని డాక్టర్ రెడ్డీ లాబొరేటరీస్ ఎదురుగా ఉన్న రోడ్డులో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టిన ఘటనలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. పోలీస్ సిబ్బంది సదరు వ్యక్తి (35)ని చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. అయితే ఆ వ్యక్తి ఆరోగ్యం విషమించడంతో ఈనెల 5వ తేదీన మృతి చెందినట్లు పోలీసులు పేర్కొన్నారు. మృతుడి బంధువులు ఎవరైనా ఉంటే బాచుపల్లి పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని కోరారు.

ఆర్టీఏ బోర్డును సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేయాలి

కుత్బుల్లాపూర్: సమాచార హక్కుకు సంబంధించిన ఆర్టీఏ బోర్డును సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేయాలని సమాచార హక్కు వికాస సమితి హైదరాబాద్ సెక్రటరీ దుబ్బాక నవీన్ విన్నవించారు. ఈ మేరకు బుధవారం ఆయన కుత్బుల్లాపూర్ ఉపకమిషనర్ నరసింహను కలిసి వినతి పత్రం అందజేశారు. ఆర్టీఏ చట్టం బోర్డుపై వివరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జాతీయ దళితసేన అధ్యక్షుడు జేమ్స్, దళిత సంఘాల నాయకుడు ఆనంద్‌బాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ స్థలం కబ్జాకు చెక్

ప్రభుత్వ స్థలమని పేర్కొంటూ బోర్డు ఏర్పాటు

సుభాష్‌నగర్: గాజులరామారం లోని సర్వే నం. 13లో వారం రోజులుగా జరుగుతున్న కబ్జాకు రెవెన్యూ అధికారులు చెక్ పెట్టారు. ప్రభుత్వ స్థలం కబ్జా అనే శీర్షికతో 'సాక్షి'లో ప్రచురితమైన కథనానికి తహసీల్దార్ రెహమాన్ స్పందించారు. బుధవారం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రజనీకాంత్ తన సిబ్బందితో వెళ్లి సదరు స్థలంలో తెలంగాణ ప్రభుత్వ భూమి అని పేర్కొంటూ బోర్డు ఏర్పాటు చేశారు.

అందరూ ఒక్కటై..

కోట్లు విలువ చేసే ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసేందుకు ఇటీవల కొన్ని పార్టీల స్థానిక నాయకులు రహస్యంగా సమావేశమయ్యారు. ఎవరికి ఎన్ని గజాల స్థలం రావాలో ముందే వాటాలు వేసుకున్నారు. ఇంకేముంది అందరం ఒక్కటై స్థలాన్ని తమ ఆధీనంలోకి తీసుకుందామని ఒప్పందం కుర్చున్నారు. కబ్జా విషయాన్ని 'సాక్షి'వెలుగులోకి తీసుకురావడం.. అధికారులు వెంటనే స్పందించడంతో వారు తోక ముడిచారు.

ఒప్పందం కుదిరినట్టుంది!

- గతంలో ఫిర్యాదు చేసి కూల్చివేయించారు..
- ఇప్పుడు నిర్మాణం జరుగుతున్నా నోరు మెదపడం లేదు



గతేడాది ఆగస్టులో రెవెన్యూ అధికారులు కూల్చివేసిన బేస్మెంట్లు (ఫైల్)



అదే స్థలంలో ప్రస్తుతం జరుగుతున్న నిర్మాణం

జగద్గిరిగుట్ట: డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్పలోని చర్చ్ సమీపంలో స్థలం కబ్జా అవుతుందని గతేడాది ఆగస్టులో గృహకల్ప వాసులు మండల ఆఫీస్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన అధికారులు నిర్మించిన 5 బేస్‌మెంట్లను కూల్చివేశారు. కాగా ఆదే స్థలంలో తిరిగి గత రెండు రోజులుగా గదుల నిర్మాణాలు చేట్టారు. ఇంతకు ముందు ఫిర్యాదు చేసినవారు ఇప్పడు నోరుమెదపకపోవడం విశేషం. వీరికి భారీ మొత్తంలో డబ్బులు ముట్టినట్లు సమాచారం. అయినప్పటికీ వీటిపై పలు ఫిర్యాదులు రావడం బుధవారం ఉదయం రెవెన్యు సిబ్బంది వచ్చి తూతూమంత్రంగా కూల్చివేసి వెళ్లిపోయారు. ఆ తర్వాత దర్జాగా కుర్చీ వేసుకొని డివిజన్‌కు సంబంధించిన ఓ కాలనీ అధ్యక్షుడు అంతా ముందుండి నడిపిస్తున్నాడని తెలిసింది. ఇలా కాలనీ అధ్యక్షుడు, సంక్షేమ సంఘం నాయకుల మధ్య సయోధ్య కుదురడంతో ఇక ఈ స్థలం ఇటు గృహకల్పవాసులు స్థలం కాకుండా అటు ప్రభుత్వ స్థలం కాకుండా ఒక్కసారిగా ప్రైవేటు స్థలం అయిపోయింది.

గ్యాస్ పైప్‌లైన్ లీక్

- పెద్ద ఎత్తున చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది
- 45 నిమిషాలు ట్రాఫిక్‌ను నిలిపేసిన పోలీసులు
- ఎలాంటి అపశ్రుతి జరగకపోవడంతో ఊపిరిపీల్చుకున్న పోలీసులు



మరమ్మత్తులు చేస్తున్న సిబ్బంది

దుండిగల్: గ్యాస్ పైపులైన్ లీకేజీ కావడంతో స్థానికులతో పాటు ప్రయాణికులు భయభ్రాంత్రులకు గురయ్యాయారు. సకాలంలో పోలీసులు సమయసూరితో వ్యవహరించడంతో ప్రమాదం తప్పింది. వివరాల్లోకి వెళితే.. భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్‌కు సంబంధించిన గ్యాస్ పైపులైన్లు గండిమైసమ్మ చౌరస్తా నుంచి సూరారం వైపు ఉన్నాయి. ఈ క్రమంలో వేదిక ఫంక్షన్ హాల్ ఎదురుగా ఉన్న ఓ పెట్రోల్ బంక్ వద్ద గ్యాస్ లీక్ అవుతున్నట్లు స్థానికులు గుర్తించారు. వెంటనే దుండిగల్ పోలీసులకు సమాచారం అందిచగా వారు సంబంధిత నిర్వాహకులకు సమాచారం ఇచ్చారు. వెంటనే సదరు సంస్థ టెక్నీషిన్లు మరమ్మత్తులు చేపట్టారు. గ్యాస్ లీకేజీ అయిన సంఘటన స్థలం నుంచి పోలీసులు అందరిని పంపించివేశారు. బహదూర్‌పల్లి చౌరస్తా నుంచి గండిమైసమ్మ వరకు, గండిమైసమ్మ నుంచి సూరారం వరకు సమారు 45 నిమషాల వరకు ట్రాఫిక్‌ను నిలిపివేశారు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సంస్థ ప్రతినిధులు మరమ్మత్తులు చేపట్టడంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు. ముందుగానే పోలీసులు ఎలాంటి సంఘటనలు చోటు చేసుకుండా అన్ని చర్యలు తీసుకున్నారు. అగ్నిమాపక సిబ్బంది సైతం అందుబాటు ఉన్నారు.



గేటెడ్ కమ్యూనిటీలో చోరీ

దర్యాప్తు చేస్తున్న బాచుపల్లి పోలీసులు

నిజాంపేట్: ఓ గేటెడ్ కమ్యూనిటీలో రెండు ఇళ్లల్లో ఇంటి తాళాలు పగుల గొట్టిన దొంగలు ఇంట్లోని బంగారు, వెండి వస్తువులతో పాటు నగదును సైతం ఎత్తుకెళ్లిన సంఘటన బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాచుపల్లిలోని సీతారాం విల్లాస్ గేటెడ్ కమ్యూనిటీలో మంగళవారం అర్ధరాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. రెండు విల్లాలు 21బీ, 2బీ ఇళ్ల తాళాలు పగులగొట్టిన దొంగలు విశ్వనాథం అనే వ్యక్తి ఇంట్లోలోని 30 గ్రాముల బంగారు ఆభరణాలు, కేజీ వెండి వస్తువులు, సుమారు రూ.30వేల వరకు నగదును ఎత్తుకెళ్లారు. అదే విధంగా శ్రీనివాస్‌రావు అనే వ్యక్తి ఇంట్లో వెండి వస్తువులతో పాటు రూ.10వేల నగదుతో పాటు లాకర్‌ను సైతం ఎత్తుకెళ్లారు. ఫిర్యాదు స్వీకరించిన బాచుపల్లి పోలీసులు సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

PLOT FOR SALE

- షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఔట్లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రెస్టుతో 20 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, ఫ్రీసైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. [H-799912]
- హైదరాబాద్ నుండి నర్సాపూర్ హైవేలో కౌడిపల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ ఫార్మ్ ల్యాండ్‌లో గజం కేవలం 3 వేలకే స్పాట్ రిజిస్ట్రేషన్ చేయబడును. మార్కెటింగ్ టీం కావలెను. 9030591797. [H-787939]
- Nest Infra Developers, జెహపూర్ & బీబీ నగర్‌లలో With RERA HMDA ప్లాట్లు అమ్మకానికి కలవు, బ్యాంక్ లోన్ కలదు, సంప్ర: 9553161615. [H-801676]
- VJA, మంగళగిరి, బెంజిసర్కిల్‌కి 6 కి.మీ. బందరు రోడ్డు, గన్నవరం, నున్న నూజివీడు రోడ్డులో కంచికచర్ల దగ్గర ఇళ్ళ ప్లాట్స్ చ॥గ॥ 1,900/- నుండి 16,500/- సంప్ర: ✆ 97033 13505 [B-220]
- Ameenpur, Maruthi Nagar, Ward 24, H.No: 14-46, E/S 30' Feet Road, 665 Sq.yds Plot No's 104 B & 105 B with Room & Compound Wall Call: 8019729654 [H-799771]

Services

BUSINESS SERVICE

- మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును Ph: 9100329739. [H-799709]

BUSINESS OFFER

- మీ బంగారం తాకట్టులో ఉందా. వడ్డీ చెల్లించలేకపోతున్నారా. ఎటువంటి ఫైనాన్స్‌లో ఉన్నా బంగారాన్ని విడిపించి ఈరోజు మార్కెట్ ధరకే కొనబడును. ఫోన్: 9550606222. [H-787736]

PERSONAL CARE

CHANGE OF NAME

- I, Tembur Jagadamba, W/o Tembur Shanta Rao, R/o H.No: 5-5-36-332/169/A, AVB Puram Kukatpally, Hyd - 500072, Changed my earlier name is Karanam Lakshmi to Tembur Jagadamba. For all future purpose. [HA-31657]
- I, Chalamala Naresh S/o, Chalamalla Ankulaiah R/o P. No: 175, Road No.11, Hasthinapuram Ext Colony, Hasthinapuram, L B Nagar Karmanghat, Rachakonda, Rangareddy, Telangana-500079, have changed my name to CHALAMALLA NARESH. [DA-32838]
- I, Saladi Sishir, S/o Saladi Shiva Krishna, Mother Name: Miriyala Kamakshi R/o 37/32, Rajeev Gruha Kalpa, Nizampet, Qutbullapur, Medchal Malkajgiri, TS 500090, I have changed my earlier name from Saladi Sishir sai to Saladi Sishir as per certificates. For all future purposes. [HA-31656]

OLD AGE HOME

- నారీ వృద్ధుల కోసం మరియు భార్యాభర్తల కోసం 24 గం. A/C & N/C గదులు అటాచ్డ్ బాత్‌రూమ్ ఫర్నీచర్‌తో మేడిపల్లి హైవే ఉప్పల్ & Ecil. 24/7 మెడికల్ సర్వీస్. ఫోన్: 9515474083 / 9700006699. [H-788146]

TOURS & TRAVELS

- SVS టూర్స్ & ట్రావెల్స్ వైష్ణోదేవి, నేపాల్, నర్మదా పుష్కర్, చార్‌ధామ్, అమర్‌నాథ్, తమిళనాడు, కర్ణాటక, గుజరాత్ యాత్రలకొరకు సంప్ర: 9080123243 / 7386579123. [H-799761]

Wanted

- అన్నపూర్ణ హోమ్‌కేర్ 24 గం॥ ఇంట్లోనే ఉండి వంట పని, కేర్ టేకర్స్ పేషెంట్‌కేర్, పెద్దవారికి సేవ చేయడానికి ఆయాలు, హెల్పర్స్, స్త్రీ/పురుషులు కావలెను. జీతం : 16000/- to 30000/- రూమ్+మీల్స్ ఫ్రీ. 9390427694 [H-788071]
- ఉప్పల్ డిపో వద్ద మా ఫార్మా కంపెనీని ఇండిపెండెంట్‌గా ఆఫీస్ నడపగల క్లర్క్ విత్ కంప్యూటర్ ఆపరేటర్, టూరింగ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Ag: 40 ఆపైన. ఫోన్: 7989823219. [H-801549]
- Biryani & Fast Food లో అనుభవం కలిగిన మాస్టర్ + అసిస్టెంట్ కావలెను. Location: Kondapur, HYD. ఫోన్: 7842291059. [H-801491]
- ఆ॥సె॥సూపర్‌వైజర్స్ కా॥. Sal: 15-20K, 8Hrs, ESI, PF+ ఫుడ్ ఫ్రీ+గ్రాడ్యువిటీ, కార్ డ్రైవింగ్ తెలిస్తే సెక్యూరిటీకి అదనపు శాలరీ. Ph: 9492883231. Nr. IDA, బొల్లారం, బాచుపల్లి. [HA-13609]
- J గ్రూప్ (రియల్ ఎస్టేట్) నందు పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను Q: SSC, Inter. Sal+ Incentives+ కమీషన్. Ph: 9848899928 [HA-96788]
- హరేకృష్ణ హోం కేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 18k ఫోన్: 9640258899 / 9640468899. [H-799851]
- షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పనిచేయుటకు లేడి సూపర్‌వైజర్స్, నర్సులు, ఆయాలు, వాచ్‌మెన్‌లు, భార్యాభర్తలు కావలెను. ఫోన్: 9391036931, 9246585901. [HA-13601]
- Urgent Required Marketing Executives Good Understanding for Market Research & Techniques Qly: inter (with 2 Wheeler Must) Secunderabad Call: 9502126738 / 7799449448 [H-804812]
- Need Rtd. Govt / Pvt Employees, Homemakers for Kotak. P/F Jobs. 35K pm Inc+ Foreign Trips. PH: 6304994315. [HA-96815]
- Micromap Electronic Systems Pvt. Ltd. Walk-In-Interview on 09.03.2024 at 10 AM onwards Sales Executives: 2, MBA or Graduate with 2 year Experience. Engineer (B.Tech / Diploma - ECE or similar background):2, Technicians (ITI or similar background) : 4, Office Co-ordinator (Female) Any Graduate : 1 Note: Must have good communication skills in Telugu, English and Hindi Salary as per Company norms Call us at: 9119990765 www.micromaponline.com Mail ID: hrd@micromaponline.com [HA-13297]
- Wanted Marketing Executives. AHARA Condiments, Nadergul. SEND CV to aharacondiments@gmail.com CALL: 9567961385 / 9959977727 [H-804814]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు — జోన్ సెంటర్స్

3+2 3 ప్రకటనలకు చెల్లించండి, 2 ప్రకటనలు ఉచితంగా పొందండి

దిల్‌సుఖ్‌నగర్	9912348016	రాజేంద్రనగర్	9010202372
ఎల్.బి.నగర్	9912225475	కూకట్‌పల్లి	9912225476
తార్నాక	9010202751	బాలానగర్	9951602997
సికింద్రాబాద్	9010299013	మల్కాజ్‌గిరి	9505507562
చిక్కడపల్లి	9912225453	మెహదీపట్నం	9912225468
అబిడ్స్	9705144457	చందానగర్	9912225453
అమీర్‌పేట్	9505507563	ఉప్పల్	7095250115

వివరాలకు : 6-3-1091, సాక్షి టవర్స్, రోడ్ నెం. 1, బంజారాహిల్స్, హైదరాబాద్ - 34 Ph: 040-2325 6000, Ext : 6235 Cell : 9912225453

केनरा बैंक Canara Bank Syndicate

మిడ్ కార్పొరేట్ బ్రాంచ్, హైదరాబాద్ 3-5-874/19/1 to 3, ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్ ప్రక్కన, హైదర్‌గూడ, హైదరాబాద్-500029, తెలంగాణ. ఫోన్ నం: +91-40-23436945 / 23436919 ఇ-మెయిల్: cb2423@canarabank.com

విడిపించుకునే హక్కు నోటీసు

Ref: 2423-BR/NTHREE /2023-24/RN తేది: 01-02-2024

To: **1. M/s Nthree Ancillary Services LLP**, ఒక LLP సంస్థ, ప్రాతినిధ్యం వహించు భాగస్వాములు 2, 3 మరియు 4, నమోదిత కార్యాలయం: 7-17-4/3, ఫ్లాట్ నం.3, కిర్లంపూడి లేఅవుట్, చిన్నవాల్తేరు, విశాఖపట్నం, ఆం.ప్ర-530017, **2. కార్పొరేట్ చిరునామా:** ఫ్లాట్ నం.1606, పోలారిస్, మీనాక్షి స్కైలాంజ్, ఖానామెట్ గ్రామం, హైటెక్స్ రోడ్, హైదరాబాద్, తెలంగాణ-500084, **3. శ్రీ బండి నితిన్ ప్రసాద్ (పార్టనర్ / గ్యారంటార్) తండ్రి బండి వీర నటరాజ్,** 7-17-4/3, ఫ్లాట్ నం.3, ది పామ్స్ అపార్ట్‌మెంట్స్, చిన్నవాల్తేరు, కిర్లంపూడి లేఅవుట్, విశాఖపట్నం (అర్బన్), ఆంధ్రప్రదేశ్ - 530017, **4. శ్రీ నితీష్ ప్రసాద్ బండి (పార్టనర్ / గ్యారంటార్) తండ్రి బండి వీర నటరాజ్,** 382, ఎంబీసీ ప్రిస్టీన్, సర్జాపూర్, ఔటర్ రింగ్‌రోడ్, ఇబ్లూర్, నన్‌సిటీ అపార్ట్‌మెంట్స్ వెనుక, బెల్లందూర్, బెంగళూరు, కర్ణాటక-560103, **5. మిస్ గొర్రిపాటి పుష్పమి (పార్టనర్ / గ్యారంటార్) తండ్రి రమేష్ గొర్రిపాటి,** 8-3-228, శ్రీనివాస గ్రామం, ఫ్లాట్ నం.305, తారా-1, యూసుఫ్‌గూడ, హైదరాబాద్, తెలంగాణ-500045, **6. శ్రీమతి గొర్రిపాటి పద్మతులసి (గ్యారంటార్/ మార్టిగేజర్) భర్త రమేష్ గొర్రిపాటి,** 8-3-228, శ్రీనివాస గ్రామం, ఫ్లాట్ నం.305, తారా-1, యూసుఫ్‌గూడ, హైదరాబాద్, తెలంగాణ-500045, **7. శ్రీమతి బండి నళిని (గ్యారంటార్/ మార్టిగేజర్) భర్త బండి వీర నటరాజ్,** 7-17-4/3, ఫ్లాట్ నం.3, ది పామ్స్ అపార్ట్‌మెంట్స్, 62 చిన్నవాల్తేరు, కిర్లంపూడి లేఅవుట్, విశాఖపట్నం (అర్బన్), ఎల్బీ కాలని, ఆంధ్రప్రదేశ్-530017, **8. శ్రీమతి బండి నళిని భర్త బండి వీర నటరాజ్,** ఫ్లాట్ నం.302, 2వ అంతస్తు, 'లార్డ్స్ ఎన్‌క్లేవ్', డోర్ నం.64-5-18, మున్సిపల్ వార్డు నం.28, 9వ డివిజన్, కొమ్మ సీతారామయ్య జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఎదురుగా, కొమ్మ పూర్ణచంద్రరావు వీధి, పటమట లంక, విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ పిన్:520010, **9. శ్రీమతి గొర్రిపాటి పద్మతులసి భర్త రమేష్ గొర్రిపాటి,** ఫ్లాట్ నం.102, గ్రౌండ్‌ఫ్లోర్, 'లార్డ్స్ ఎన్‌క్లేవ్', డోర్ నం.64-5-18, మున్సిపల్ వార్డు నం.28, 9వ డివిజన్, కొమ్మ సీతారామయ్య జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఎదురుగా, కొమ్మ పూర్ణచంద్రరావు వీధి, పటమట లంక, విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ పిన్:520010, **10. శ్రీమతి గొర్రిపాటి పద్మతులసి భర్త రమేష్ గొర్రిపాటి,** డోర్ నం.64-1-19ఎ, మున్సిపల్ వార్డు నం.28, 9వ డివిజన్, డి-మార్ట్ దగ్గర, కృష్ణవేణి పాఠశాల రోడ్డు, పటమట, విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ పిన్:520010.

డియర్ సార్/ మేడమ్,

విషయం: SARFAESI చట్టం 2002లోని సెక్షన్ 13(8) క్రింద విడిపించుకునే హక్కు అమలు చేయడానికి నోటీసు.

తెలంగాణ రాష్ట్రం కోసం హైదరాబాద్ వద్ద గౌరవ ఉన్నత న్యాయస్థానం నిర్దేశించిన ప్రిపొజిషన్‌కు అనుగుణంగా, సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు తనఖాదారుకు 30 రోజుల ప్రత్యేక నోటీసు ఇవ్వడం ద్వారా, అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందు, ఈ నోటీసు జారీ చేయబడింది.

మీకు తెలిసిన విధంగా, **M/s Nthree Ancillary Services LLP** పేరున లోన్ ఖాతా MSME-OD నంబరు 4926261000014 లో తెలిపిన మొత్తం **రూ.3,95,75,104.31/- (మూడు కోట్ల తొంభై ఐదు లక్షల డెబ్బై ఐదు వేల నూట నాలుగు రూపాయల ముప్పై ఒక పైసలు మాత్రమే)** మరియు వ్యయాలు, ఖర్చులు మరియు 01-11-2023 నుండి సాలీన 11.90% రేటు వంతున భవిష్యత్ వడ్డీ చెల్లించాలని మిమ్మల్ని డిమాండ్ చేస్తూ కెనరా బ్యాంక్ అధీకృత అధికారి 17-11-2023 తేదీ గల డిమాండ్ నోటీసు జారీ చేశారు.

పైన పేర్కొన్న సదరు డిమాండ్ నోటీసులో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున, SARFAESI చట్టంలోని నియమాల ప్రకారం 25-01-2024 తేదీ గల స్వాధీనతా ప్రకటనలో మరియు 30-01-2024న వరుసగా హైదరాబాద్ మరియు విజయవాడలో సాక్షి (తెలుగు) మరియు టైమ్స్ ఆఫ్ ఇండియా (ఇంగ్లీష్) దినపత్రికలలో ప్రచురించబడిన స్వాధీనతా ప్రకటనలో వివరించబడిన సెక్యూర్డ్ ఆస్తులను కెనరా బ్యాంక్ అధీకృత అధికారి లాంఛనప్రాయ/భౌతిక స్వాధీనం చేసుకున్నారు.

17-11-2023 తేదీ గల డిమాండ్ నోటీసులో పేర్కొన్న విధంగా బకాయి మొత్తం **రూ.3,95,75,104.31/- (మూడు కోట్ల తొంభై ఐదు లక్షల డెబ్బై ఐదు వేల నూట నాలుగు రూపాయల ముప్పై ఒక పైసలు మాత్రమే)** మరియు వ్యయాలు, ఖర్చులు మరియు 16-11-2023 నుండి 13.90% రేటు వంతున భవిష్యత్ వడ్డీలను ఈ ప్రకటన తేదీ నుండి 30 రోజులలోగా పూర్తిగా చెల్లించి బ్యాంకు స్వాధీనంలో ఉన్న ఆస్తులను తిరిగి పొందాలని ఇందుమూలంగా మీకు ఒక చివరి మరియు తుది అవకాశం ఇవ్వడమైనది, లేనిచో దిగువ తెలిపిన ఏదో ఒక విధానాన్ని నిర్దేశిస్తూ దినపత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురించబడుతుంది:

ఎ) ఇదేతరహా సెక్యూర్డ్ ఆస్తులతో వ్యవహరిస్తున్న లేదా ఇతరత్రా ఆస్తులను కొనుగోలు చేయడంలో ఆసక్తి గల వ్యక్తుల నుండి కొటేషన్లు పొందడం ద్వారా; లేదా బి) ప్రజల నుండి టెండర్లు కోరడం ద్వారా; లేదా సి) బహిరంగ వేలం నిర్వహణ సహా ఇ-వేలం విధానం ద్వారా; లేదా డి) ప్రైవేట్ ట్రీటీ ద్వారా.

SARFAESI చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం, దినపత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందు ఏ సమయంలోనైనా సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు మీకు అర్హత ఉంది, విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకునే మీ హక్కు రద్దు అవుతుంది. సక్రియోత్పు చట్టం/ లేదా అమలులో ఉన్న ఏదేని ఇతర చట్టం క్రింద బ్యాంకుకు ఉన్న ఏవేని ఇతర హక్కులకు ప్రతికూలాభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఉంటుంది.

తేది: 01-02-2024, ప్రదేశం: హైదరాబాద్ — అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

సాక్షి — మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి. 9912220366 9912348029

విజేత
Fresh Healthy Living

SINCE 7th MARCH 1999

CELEBRATING 25 YEARS OF VIJETHA

విజయవంతమైన 25వ వార్షికోత్సవం

- 1999 లో స్థాపించబడిన విజేత సూపర్ మార్కెట్స్ నాణ్యతకు, విలువకు, సౌలభ్యానికి చిహ్నంగా ఉంటూ ఎన్నో గృహాలలో అంతర్భావంగా మారింది.
- మా అభివృద్ధికి కారణమైన మా కస్టమర్‌లకు వారు చూపించిన అపార నమ్మకానికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు
- రాబోయే విజయ ప్రయాణం లో మీరంతా భాగస్వామ్యులుగా ఉంటారని కోరుకుంటూ...



- మురకొండ జగన్మోహన్ రావు
మేనేజింగ్ డైరెక్టర్ -
విజేత సూపర్ మార్కెట్స్ ప్రైవేట్ లిమిటెడ్

CELEBRATING 25 YEARS OF VIJETHA

జూబిలీ జాక్ పాట్ లక్కీ డ్రా

23rd Feb - 31st Mar 2024

లక్కీ విజేతలు



మొదటి బహుమానం
1 లక్కీ విజేత
1 Tata Nexon



రెండవ బహుమానం
5 లక్కీ విజేతలు
Royal Enfield Classic 350



మూడవ బహుమానం
25 లక్కీ విజేతలు
25 Chetak Urbane EV Scooters



బోనస్ బహుమానం
111 లక్కీ విజేతలు
Panasonic Electric 1KG Rice Cookers

Item	Unit	Vijetha Price
COCONUT BIG	PER PC	₹26
KIRAN MELON	PER KG	₹18
BANANA FRUIT	PER KG	₹35
KHARBUJ (MUSK MELON)	PER KG	₹39
SWEET POTATO	PER KG	₹29
ORIGINAL KIMIA DATES / ELEPHANT DATES 400G BOX	MRP ₹ 310/320	Vijetha Offer BUY 1 GET 1 FREE
GRAPES GREEN SEEDLESS PUNET	PER PUNET	₹35
ORANGE NAGPUR	PER KG	₹49
GRAPES BLACK SEEDLESS PUNET	PER PUNET	₹54
ORANGE IMPORTED 4PC PACK	PER PACK	₹99
APPLE RED DELICIOUS 4PC PACK	PER PACK	₹139
APPLE ROYAL GALA 4PC PACK	PER PACK	₹149

OFFERS VALID FROM 7th TO 10th MARCH 2024 ONLY.

*T&C Apply.

SINCE 1999 ... in Customer Service

విజేత సూపర్‌మార్కెట్స్ ప్రైవేట్ లిమిటెడ్

హైదరాబాద్ • విశాఖపట్నం • గుంటూరు • విజయవాడ • కాకినాడ • రాజమహేంద్రవరం

అడ్రస్: HO. 5-4/6, బాలాజి టవర్స్, చందానగర్, హైదరాబాద్ - 500 050